Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
6-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 112

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## అసెంబ్లీలో బిల్లులు.. ఢిల్లీకి అఖిలపక్షం

ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై
నేడు క్యాబినెట్ భేటీలో చర్చ
42 శాతం కోటా కోసం
రాజ్యాంగ సవరణ అవకాశాలపై చర్చ
రేషన్‌కార్డులు, ఫ్యూచర్ సిటీ అథారిటీ,
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై కూడా..
కొత్త మద్యం బ్రాండ్ల ధరల పెంపుపైనా!
ఏర్పాటు అంశంపైనా నిర్ణయం



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై గురువారం మధ్యాహ్నం సచివాలయంలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన రెండు బిల్లులను 2లో



2లో

## బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

లెక్కలు తప్పు...అన్నింటా సున్నాలే
బడ్జెట్ గారడీ అని తేలిపోయింది.
సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు టోపీ
నిరుద్యోగ భృతి పేరుతో మోసం
4లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా
మా హయాంలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
పరిశ్రమలు వెనక్కి పోతున్నాయి
గతానికి..నేటికీ తేడాను ప్రజలు గుర్తించారు
బడ్జెట్‌పై నిలదీసిని వైకాపా అధినేత జగన్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత,



2లో

## భూములు అమ్మితే కానీ సర్కారు నడవని పరిస్థితి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
రూ.30 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం
నిధుల సమీకరణ పేరుతో చవకగా భూముల అమ్మకం

## నేను ఆత్మహత్య చేసుకోలేదు

అధికమొత్తంలో నిద్రమాత్రలు వాడా
పోలీసులకు వాంఙ్మూలం ఇచ్చిన గాయని కల్పన
మా అమ్మ ఆత్మహత్యాయత్నం చేయలేదు
మోతాదుకు మించి మాత్రలు మింగారు
గాయని కల్పన కూతురు దయ వెల్లడి




2లో



## ప్రజలు కూటమి వెంటే ఉన్నారని తేలింది

ల్యాండ్ గ్రాబింగ్ చట్టం వస్తే పిడి కేసులు పెడతాం
గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించుకున్నారు
గుజరాత్‌లో చట్టం వచ్చాకే ఆక్రమణలు ఆగాయి
ఢిల్లీలో మీడియాతో సీఎం చంద్రబాబు నాయుడు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అమల్లోకి వస్తే భూ ఆక్రమణలు తగ్గి, నేరస్థులకు అరదండాలు పడతాయని, సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారు. ఏపీ శాసనసభ, మండలి ముందుకు ఈ బిల్లు వచ్చింది. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన సీఎం.. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం.

2లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

రెండు స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బిజెపి



**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది.

- మిగతా 2వ పేజీలో

## తొలి రోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

పరీక్ష రాసిన విద్యార్థులు 5.14 లక్షలు
17 వేల మంది గైర్హాజరు
విద్యార్థులకు ఉక్కపోత.. పలుచోట్ల తాగునీటి సమస్య

## ఇవిగో ఆధారాలు.. విచారణకు ఆదేశించండి

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ. చిత్రంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు
17 మంది వీసీల రాజీనామాలపై విచారణకు శాసనమండలిలో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ డిమాండ్

అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్ల మూకుమ్మడి రాజీనామాలపై





## ఇవిగో ఆధారాలు.. విచారణకు ఆదేశించండి



శాసన మండలి మరోసారి అట్టుడుకింది. వీసీల రాజీనామాలపై విచారణకు మండలిలో వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేయడంతో ఆధారాలిస్తే విచారణ జరిపిస్తామని ఇటీవల విద్యా శాఖ మంత్రి లోకేశ్ చెప్పారు. బెదిరింపులు, మౌఖిక ఆదేశాలతోనే వీసీలు రాజీనామా చేశారని వైఎస్సార్‌సీపీ మంగళవారం సభలో ఆధారాలు సమర్పించి.. 'ఇవిగో ఆధారాలు.. చిత్తుశుద్ధి, ధైర్యం ఉంటే నిష్పాక్షిక విచారణకు ఆదేశించాలి' అని డిమాండ్ చేయడంతో అధికారపక్షం కంగుతింది. మండలిలో ప్రశ్నోత్తరాల అనంతరం ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 'వీసీలను ఉన్నత విద్యా మండలి నుంచి బెదిరించి రాజీనామా చేయమని చెప్పారనుడానికి ఆధారాలిస్తున్నాం. వీసీల కార్యాలయాలకు వెళ్లి ఎలా దౌర్జన్యం చేశారో వీడియోలు కూడా ఇస్తున్నాం. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే.. వారు తప్పు చేయలేదని అనుకుంటే విచారుణకు ఆదేశించాలి.

# బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే మీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకోర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయించింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు. 18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని అన్నారు. తల్లికి వందనం కోసం మొదటి బడ్జెట్ లో రూ. 5, 386 కోట్లు కేటాయింపులు చేశారు. ఈసారి నెంబర్ మోసంతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఎలాగూ మోసం చేసేది కదా అని ఇలా చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లాడికి కూడా బకాయిలు పెడుతూ.. ఎగనామం పెడుతున్నారు. చంద్రబాబుకి రైతులను మోసం చేయడం కొత్తేం కాదు రైతు భరోసా పేరిట రైతన్నలను గతంలోనే కాదు..ఇప్పుడూ మోసం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల సాయం అందిస్తామన్నారు. కిందటి ఏడాది ఎగ్గొట్టారు. ఈసారి కూడా ఆ పని చేస్తే.. రెండు బ్జడెట్‌లకు కలిపి రూ.40 వేలు ఎగనామం పెట్టినట్లు అవుతుంది. దీపం పథకం కింద మరో మోసానికి దిగారు. ఎలాగూ ఎగనామం పెట్టేదే కదా.. మోసమే కదా అని కేటాయింపులు చేసుకుంటూ పోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం.. 50 ఏళ్లు నిండిన వాళ్లకు పెన్షన్‌ల విషయంలో మరో 20 లక్షల మంది జత కావాల్సి ఉంది. రెండేళ్లలో రూ.96 వేల చొప్పున మోసం చేశారు. సూపర్ సిక్స్.. సెవెన్ కింద అన్ని పథకాలకు కలిపి మొత్తం.. దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కిందటి ఏడాది రూ.7 వేల కోట్లు పెడితే.. రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులే రూ.17, 179 కోట్లు మాత్రమే. బాబు షూరిటీ.. మోగ్యారెంటీకి ఇదే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పథకాలు ఇవ్వకూడదని, ఎలాంటి సాయం చేయకూడదని చంద్రబాబు అన్నారు. ఇవ్వకపోవడానికి అదేమైనా మీ బాబుగారి సొమ్మా.అది ప్రజల సొమ్ము.ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది.పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తానని రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఇలా.. బహిరంగంగా మాట్లాడతారా?. ఇలాంటి వ్యక్తి సీఎంగా అర్హుడేనా?.. . ఇలాంటికిని సీఎం స్థానంలో కొనసాగించడం ధర్మమేనా?. అని జగన్ ప్రశ్నించారు. మా హయాంలో సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచాం. మా హయాంలో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. 10 పిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం.

# భూములు అమ్మితే కానీ సర్కారు నడవని పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: భూములు అమ్మితే కాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణ వచ్చిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైడ్రా, మూసీ వెంట ఇళ్ల కూల్చివేతలు.. వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందని బుధవారం ఆయన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. రూ.30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను చవకగా అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు మాట మార్చారన్నారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్, ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దబీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పులు చేసినప్పటికీ, ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు%-%రంగారెడ్డి, సీతారామసాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కల్యాణ లక్ష్మి పథకాల అమలు, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించినట్లు తెలిపారు.

# నేను ఆత్మహత్య చేసుకోలేదు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని, తన కుమార్తె విషయంలో చోటుచేసుకున్న మనస్పర్థల వల్ల నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్టు గాయని కల్పన తెలిపారు. ఈ విషయానికి సంబంధించి కేపీహెచ్‌బీ పోలీసులు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. 'కల్పన గత 5 సంవత్సరాల నుంచి భర్తతో కలిసి హైదరాబాద్‌లోని విల్లాలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె దయ ప్రసాద్‌కి, కల్పనకు మధ్య చదువు విషయంలో ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. అనంతరం ఆమె హైదరాబాద్‌కు చేరుకున్నారు. అదే సమయంలో కల్పన భర్త ప్రసాద్.. ఆమెకు పలుమార్లు ఫోన్ చేయగా స్పందన లేదు. దీంతో, ప్రసాద్ కాలనీ వెల్ఫేర్ సభ్యులకు ఫోన్ చేసి చెప్పగా, వారు ఆఎంఒ 100కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. కేపీహెచ్‌బీ పోలీసులు, కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ ఇంటి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో వెనుక వైపు ఉన్న కిచెన్ డోర్ నుంచి లోపలికి ప్రవేశించి, బెడ్ రూమ్‌లో అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను సమీపంలోని ఆస్పత్రికి తరలించాం ' అని పోలీసులు వెల్లడించారు. తాను ఆత్మహత్యాయత్నం చేయలేదని, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం లేదని కల్పన చెప్పినట్టు పోలీసులు పేర్కొన్నారు. తనకు, తన కుమార్తెకు జరిగిన విషయంలో నిద్ర పట్టక అధిక మొత్తంలో నిద్ర మాత్రలు వేసుకోవడం వల్ల ఇలా జరిగిందని ఆమె వెల్లడించినట్టు తెలిపారు. మాఅమ్మ ఆత్మహత్యాయత్నం చేయలేదు. దయచేసి తప్పుడు కథనాలు సృష్టించవద్దు ' అని గాయని కల్పన కుమార్తె దయ తెలిపారు. కల్పన ఆరోగ్య పరిస్థితిపై ఆమె కుమార్తె దయ మీడియాతో మాట్లాడారు. తన తల్లి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఆమెది ఆత్మహత్యాయత్నం కాదని చెప్పారు. ' అమ్మ ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆమె సింగర్ మాత్రమే కాదు ప్రస్తుతం ఎల్ఎల్‌బీ, పీహెచ్‌డీ కూడా చేస్తున్నారు. ఇటీవల ఇన్‌సోమ్నియాతో ఇబ్బందిపడ్డారు. వైద్యుల సూచన మేరకు ఆమె మాత్రలు తీసుకుంటున్నారు. ఒకింత ఎక్కువ మోతాదులో మందులు తీసుకోవడం వల్ల ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లారు. అంతేకానీ, ఆమె ఆత్మహత్యాయత్నం చేయలేదు. దయచేసి తప్పుడు కథనాలు సృష్టించవద్దు. మా కుటుంబమంతా సంతోషంగా ఉంది. నా తల్లిదండ్రులు ఆనందంగా జీవిస్తున్నారు. త్వరలోనే ఆమె ఇంటికి తిరిగి వస్తారు ' అని అన్నారు. హైదరాబాద్ కేపీహెచ్‌బీలోని విల్లాలో ఉంటున్న కల్పన మంగళవారం సాయంత్రం చెన్నైలో ఉన్న భర్తకు ఫోన్ చేసి అపస్మారక స్థితిలోకి వెళుతున్నట్లు చెప్పారు. ఆయన వెంటనే కాలనీ సంఘం ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. వారు పోలీసులకు చెప్పారు. వారొచ్చి తలుపులు బద్దలు కొట్టి చూడగా అప్పటికే కల్పన అపస్మారక స్థితిలో ఉన్నారు. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కల్పన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు తాజాగా హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. 'కల్పన ఊపిరితిత్తుల్లో నీరు చేరడంతో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నాం. ఇన్‌ఫెక్షన్ ఉండటం వల్ల ఆక్సిజన్ అందిస్తున్నాం' అని చెప్పారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

# ప్రజలు కూటమి వెంటే ఉన్నారని తేలింది

ఇవాళ ఢిల్లీ రెండు కీలక సమావేశాలు జరిగాయి. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించాం. ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించాం. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు.. గతంలో ప్రైవేట్ భూములను 22ఇలో చేర్చారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించారని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొవిజన్ బిల్లు గురించి చర్చించాం. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు వచ్చాయి. గతంలో అధికారులు, నాయకులు కలిసిపోయారు. ప్రైవేటు భూములను బలవంతంగా 22ఈలో చేర్చారు. అటవీ భూములను కూడా ఆక్రమించారు. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ పెద్ద సమస్యగా ఉంది. వీటి నిర్మూలను వ్యవస్థలు ఏర్పాటు చేశాం. గంజాయి కట్టడి చేస్తే ఉపాధితో పాటు ప్రోత్సాహకాలు ఇస్తాం. గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతంగా అమలైంది. ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. ఏపీలో గంజాయి అనే మాట వినిపించకుండా చేసి, యువతను సన్మార్గంలో నడిపించేలా చర్యలు తీసుకుంటాం. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెట్టనున్నట్లు వెల్లడించారు. . గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకొస్తాం. గత వైసీపీ హయాంలో పెద్దఎత్తున అధికార దుర్వినియోగం జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక నేరాలు జరిగాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు సహా బకాయిలు మిగిల్చారని అన్నారు. ఏపీలో 12.94 శాతం వృద్ధి రేటు సామర్థ్యం కాగా.. ఈ ఏడాది 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. పోలవరం-బనకచర్ల అనుసంధానంపై చర్చించాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా.. నదుల అనుసంధానం జరగాలి. నదుల అనుసంధానంతో రాయలసీమకు ప్రయోజనం చేకూరనుంది. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని... పోలవరం ప్రాజెక్టుకు వాడుకోవాలని ఆలోచన చేస్తున్నాం. సంపద సృష్టించలేని వారికి పంపిణీ చేసే హక్కు లేదు. 57 శాతం ఓటుబ్యాంకు, 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రామ్మోహన్ నాయుడు, సిఎం రమేశ్ తదితరులు పాల్గొన్నరు.

# తొలి రోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: చిన్నచిన్న సమస్యలు ఎదురైనప్పటికీ ఇంటర్మీడియట్ తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఫస్టియర్ ద్వితీయ భాష పరీక్షకు 5,14,184 మంది హాజరుకావాల్సి ఉండగా, 4,96,899 మంది హాజరయ్యారు. మొత్తంగా 17,010 (3.41 శాతం) మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. హైదరాబాద్‌లో అత్యధికంగా 244 పరీక్ష కేంద్రాల్లో 87,523 మంది ఫస్టియర్ పరీక్ష రాశారు. వరంగల్, హన్మకొండలో రెండు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. పరీక్షల తీరును అధికారులు ప్రతిక్షణం పరిశీలించినట్టు ఇంటర్ పరీక్షల విభాగం ముఖ్య అధికారి జయప్రదాబాయ్ వెల్లడించారు. ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నారాయణగూడలోని రత్నా, జాహ్నవి, శ్రీచైతన్య కాలేజీలకు వెళ్లి పరీక్షల తీరును పరిశీలించారు. ఇతర అధికారులు కూడా నగరంలోని పలు కాలేజీలను పరిశీలించారు. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలోని 33 స్క్రీన్లను ప్రత్యేక సిబ్బంది పరీక్షలు పూర్తయ్యే వరకూ గమనించారు. పరీక్షకు సకాలంలో రావాలని ఇంటర్ బోర్డ్ పదేపదే సూచించినా కొన్నిచోట్ల విద్యార్థులు ఆలస్యంగా వచ్చారు. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో 162 మంది 9 గంటల తర్వాత పరీక్షకు హాజరయ్యారు. అయితే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో వారిని పరీక్షకు అనుమతించారు. ఖమ్మంలోని కొన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల లింక్ ఆలస్యమవడంతో ప్రశ్నపత్రాల బండిల్ తెరవడం ఆలస్యమైంది. దీంతో విద్యార్థులు పావుగంట



నష్టపోవాల్సి వచ్చింది. చాలాచోట్ల కమాండ్ కంట్రోల్ రూంనుంచి సకాలంలో సీసీ కెమెరాలు లింక్ అవ్వలేదన్న ఫిర్యాదులు అధికారులకు వచ్చాయి. మారుమూల ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఉక్కపోతతో ఇబ్బంది పడ్డారు. వరంగల్, ములుగు, భద్రాచలం, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడంతో ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని విద్యార్థులు తెలిపారు. తాగునీటి కోసం ఏర్పాట్లు చేసినా, ఆఖరి అరగంటలో 26 పరీక్ష కేంద్రాల్లో తాగునీరు అందక విద్యార్థులు సమస్యలు ఎదుర్కొన్నారు.



## ధరల సవరణ!

హైదరాబాద్: పాడిరైతును ప్రోత్సహించేందుకు విజయ డెయిరీ ప్రస్తుతం రైతులకు ఇస్తున్న ధరలను సవరించాలని నిర్ణయించింది. ఒక్కో లీటరు పాలపై రూ.3 వరకు పెంచాలని భావిస్తోంది. ఇప్పటికే మూడుసార్లు పాల ధరలను సవరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మార్కెట్‌లో లీటరు ఆవుపాల ధర ఇతర ప్రైవేట్, సహకార డెయిరీలతో పోలిస్తే విజయ డెయిరీ దాదాపు రూ.8 నుంచి రూ.9 ఎక్కువగా చెల్లిస్తోంది. రైతులను మరింత ప్రోత్సహించే దిశగా ఆవు పాలు లీటరుపై గరిష్టంగా రూ.3 వరకు పెంచేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీంతో లీటరు ఆవు పాల ధర రూ.42.24, గేదె పాలధర కూడా రూ.51.00 ఉండేలా అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రస్తుతం ఈ పెంపు ప్రతిపాదనలు ప్రభుత్వం వద్దకు చేరినట్టు సమాచారం. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి అతి తక్కువ ధరకు పాలు తెలంగాణకు దిగుమతి అవుతున్నాయి. కొన్ని ప్రైవేట్ డెయిరీలు, కోఆపరేటివ్ రంగంలోని డెయిరీలు పక్క రాష్ట్రాల నుంచి లీటర్‌కు రూ. 27 నుంచి రూ.32 చొప్పున ఆవుపాలను సేకరించి, మార్కెటింగ్ కమీషన్లను పెంచి మన రాష్ట్రంలో అమ్మకాలను పెంచుకుంటున్నాయి. దీని ప్రభావం విజయ డెయిరీ అమ్మకాలపై పడుతోంది. వీటితోపాటు విజయ పేరుతో కొన్ని డెయిరీలు అక్రమంగా అమ్మకాలు జరుపుతున్నాయి. ఈ సిబ్లింగ్ విజయ బ్రాండ్ల ద్వారా విజయ తెలంగాణ డెయిరీ పాల అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం రోజుకు విజయ బ్రాండ్ పాలు 2.8లక్షల లీటర్లు అమ్ముడు పోతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మకాలు పెంచే దిశగా కసరత్తు చేస్తున్న విజయ డెయిరీ.. పాడి రైతులందరికీ పాల బిల్లుల చెల్లింపులను వేగవంతం చేయడంతో పాటు ప్రోత్సహించే దిశగా ఈ మేరకు చర్యలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. తాజాగా విజయ డెయిరీ యంత్రాంగం సమావేశమై మూడు ప్రతిపాదనలు రూపొందించినట్టు సమాచారం. దాదాపు రూ.50 కోట్ల పాత బకాయిల చెల్లింపు కోసం ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా 5 నుంచి 20వ తేదీ మధ్య పాల బిల్లులు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

### నటనలు మాని...పార్టీకోసం నిజంగానే పనిచేయండి

### కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

### చురుకుగా సహాయక చర్యలు

### కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**నల్లగొండ,(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమీకి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఆదుకుంటున్నా..నిందలు వేస్తారా

### నవోదయ పాఠశాలలు తెస్తే పట్టిచుకోరా

### సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘తెలంగాణకు మోడీ 7 జవహర్ నవోదయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆల్రెడీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుండా పోయిందని అనన్నారు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలించడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. ‘మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జారుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోడీతో మంచిగా ఉంటాడు. ట్రంప్ లాంటి వ్యక్తే మోడీతో మంచిగున్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. రాహుల్ గ్రహాంతరవాసి. సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

# శిరీష హత్య కేసులో కీలక మలుపు

### ఆడపడుచు హత్య చేసినట్లు నిర్ధారణ

### భర్త వినయ్ సహకరించినట్లు పోలీసుల వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలోని మలక్‌పేటలో జరిగిన వివాహిత శిరీష హత్య కేసు కీలక మలుపు తిరిగింది. శిరీషను ఆమె ఆడపడుచు హత్య చేసినట్లు పోలీసులు నిర్ధరించారు. హత్య విషయం తెలిసినా దాన్ని బయటపెట్టకుండా తన సోదరితో కలిసి శిరీష మృతదేహాన్ని భర్త వినయ్ మాయం చేయాలనుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శిరీషకు మత్తుమందు ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత ఊపిరాడకుండా చేసి చంపినట్లు పోలీసులు తేల్చారు. వినయ్, అతడి సోదరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించటంతో చిన్న కూతురు శిరీష (32)ను కరీంనగర్‌కు చెందిన ఓ ప్రొఫెసర్ దత్తత తీసుకున్నారు. 2016లో నాగర్‌కర్నూలు జిల్లా దోమలపెంటకు చెందిన వినయ్‌ను శిరీష ప్రేమ వివాహం చేసుకుంది. ఈ పెళ్లి ఇష్టం లేని ప్రొఫెసర్ కుటుంబం ఆమెను దూరంగా ఉంచారు. దంపతులిద్దరూ మలక్‌పేటలోని జమున టవర్స్‌లో ఉంటున్నారు. ప్రైవేటు ఉద్యోగం చేసిన వినయ్ ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. శిరీష ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. 2019లో పాప జన్మించింది.నుమానం.. వేధింపులుపెళ్లయిన ఏడాది నుంచే భార్యపై అనుమానంతో వినయ్ నిత్యం గొడవ పడేవాడు. ఈ నెల 2 ఉదయం 10 గంటలకు భార్య సోదరి స్వాతికి... ఫోన్ చేసి, శిరీష ఛాతి నొప్పితో మరణించినట్టు సమాచారమిచ్చాడు. ఈ విషయాన్ని స్వాతి నిజాంపేట్‌లోని మేనమామ మధుకర్‌కు చెప్పింది. ఆయన శిరీష నంబరుకు ఫోన్ చేసి, అట్నుంచి మాట్లాడిన మహిళతో తానొచ్చేంత వరకు మృతదేహాన్ని అక్కడే ఉంచాలని సూచించాడు. అనంతరం పలుమార్లు ఫోన్‌చేసినా స్పందించకపోవటంతో ఆసుపత్రిలో సంప్రదించాడు. మృతదేహాన్ని అంబులెన్స్‌లో గ్రామానికి తీసుకెళ్తున్నట్లు వారు సమాచారమిచ్చారు. ఆసుపత్రి నుంచి అంబులెన్స్ డ్రైవర్ నంబర్ తీసుకొని ఫోన్ చేసి.. ఆరా తీయటంతో మృతదేహాన్ని నాగర్‌కర్నూలు తరలిస్తున్నట్లు చెప్పాడు. దోమలపెంట సమీపంలో ఉన్నట్టు తెలిపాడు. నగర పోలీసుల సాయంతో అంబులెన్స్ డ్రైవర్, వినయ్‌తో ఫోన్‌లో మాట్లాడించి మృతదేహాన్ని సోమవారం నగరానికి రప్పించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకి తరలించారు. అనుమానాస్పద మృతిగా చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శిరీష మెడ చుట్టూ గాయాలను గుర్తించి.. మృతురాలి బంధువులు వినయ్‌ను నిలదీయగా, పొంతన లేని సమాధానాలు చెప్పినట్టు సమాచారం. ఛాతీ నొప్పితో కుప్పకూలినపుడు సీపీఆర్ చేశానని, ఆ సమయంలో చేతి గోళ్లు గీసుకుపోయాయంటూ ఒకసారి.. మృతదేహాన్ని తరలించేటప్పుడు కుదుపులకు గాయాలైనట్టు మరోసారి చెప్పాడు. ఊపిరాడకుండా చేయటంతో ఆమె మరణించినట్టు పోస్టుమార్టం నివేదికలో సైతం వెల్లడైంది.

# అమెరికాలో కాల్పులు.. కేశంపేట యువకుడి మృతి

### ఎంఎస్ సెకండియర్ చదువుతున్న ప్రవీణ్

కేశంపేట: ఉన్నత ఆశయాలతో అమెరికా వెళ్లిన ఓ విద్యార్థి.. అక్కడ గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో మృతిచెందాడు. ఈ ఘటన తల్లిదండ్రులకు తీరని విషాదాన్ని మిగిల్చింది. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన వ్యాపారి గంప రాఘవులు, రమాదేవి దంపతులకు ప్రవీణ్‌కుమార్ (27), గాయత్రి సంతానం. గీతం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన ప్రవీణ్.. అనంతరం 2023 ఆగస్టులో అమెరికాలోని మిల్వాకీ పట్టణంలో ఉన్న యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్‌లో ఎంఎస్ చదివేందుకు వెళ్లాడు. అదే పట్టణంలోని ఓ మాల్‌లో పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్నాడు. గతేడాది డిసెంబర్ 18న ఇంటికి వచ్చిన ప్రవీణ్ జనవరి 20న తిరిగి అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 2.50 నిమిషాలకు ప్రవీణ్ తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. అయితే కుటుంబ సభ్యులు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తిరిగి ఉదయాన్నే వాట్సాప్ కాల్ చేయమని మెసేజ్ పెట్టినా ప్రవీణ్ నుంచి రిప్లయ్ రాలేదు. దీంతో ఉదయం 7 గంటలకు కుమారుడి ఫోన్‌కు కాల్ చేశారు. ఫోన్ లిఫ్ట్ చేసిన అవతలి వ్యక్తులు ప్రవీణ్ వివరాలను అడగటంతో సైబర్ నేరగాళ్లు అనుకుని ఫోన్ కట్ చేశారు. మరోసారి ప్రవీణ్‌తో కలిసి రూంలో ఉండే అతని మిత్రులకు ఫోన్ చేశారు.

# తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

### బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం

### రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు

### బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. “నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేదు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు” ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు.

## ఎడిటోరియల్



తెలంగాణ కాంగ్రెస్‌లో సన్వయం లోపించిందా ..అంటే ఔననే సమాధానం వస్తోంది. విమర్శలను గట్టిగా తిప్పికొడ్డంలో విఫలం అవుతున్నారు. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారు తున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సిఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బిజెపినేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్ష నటరాజన్ కొంత కటువుగానే ఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లనన్న పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువువగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికి వారు తామే గొప్పఅనుకుంటారు. వాడి పీకుడెంత అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో మీనాక్షి రావడంతో కొంత పార్టీలో ఆందోళన, అలజడి మొదలయ్యిందనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో తమకు తిరుగు లేదని భావిస్తున్నారు. నిజానికి కెసిఆర్ కుటుంబ పాలన, అహంకారం, బిజెపి నుంచి బండి సంజయ్‌ను మార్చడం ఇత్యాదికారణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్నరీతిలో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయి లో సమస్యలను విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల

# కాంగ్రెస్‌లో కీచురాళ్ల రొద

అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎ÷–పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటుకున్న అభిప్రాయం మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడంలో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్‌ను నియమించినట్టు చెబుతున్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జీ దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జీని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలాగా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందను పదవుల కోసం పట్టుబడుతున్నారు.మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా ఉంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడైందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీయాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్ద ఎత్తునా మాలల సభ నిర్వహించారు. నిజానికి ఆయనింటినుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపి ఉన్నా..ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదించడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు. అలాగే ఇటీవల మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్ కూడా తన సామాజికవర్గం నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ ముఖ్యులపై తీవ్ర ఆరోపణలు చేసారు. సికింద్రాబాద్ బరిలో దానం నాగేందర్‌కు కాకుండా తనకు టికెట్ ఇచ్చి ఉంటే గెలిచేవాడనని అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యనించారు. ఎంపి టికెట్ నిర్ణయం అనేది అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే తప్ప అది రాష్ట్ర నాయకుల నిర్ణయమన్న విషయం కాదన్నది అంజన్‌కుమార్ యాదవ్ వంటి సీనియర్ నాయకుడికి తెలియదనుకోవడానికి లేదు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీని దక్కించుకోవడానికే తన సామాజికవర్గం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పెద్దలను పరోక్షంగా దారికి తెచ్చుకునే వ్యూహంతోనే అంజన్‌కుమార్ యాదవ్ ఈ సమావేశం ఏర్పాటు చేసి ఉంటారని రాజకీయ పరిశీలకులు కూడా అంచనా వేస్తున్నారు.

# విస్తరణ దిశగా బిజెపి అడుగులు !

మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం తరవాత బిజెపి ఏ మాత్రం తగ్గడంలేదు. ఢిల్లీ గెలుపును ఆకాశమంత చేసి ప్రచారం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్నికలకు ముందే జరిగిన వరుస ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడంతో ఇక బిజెపి మరింత దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జరుగుతున్న వేళ బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. బీహార్‌లోనూ సొంతంగా పాగా వేసేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. బెంగాల్లో మరోమారు తమవంతుగా ప్రయత్నాలు చేపట్టారు.ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బిజెపికి అత్యంత ముఖ్యం. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఎత్తుల ముందు కాంగ్రెస్ పెద్దగా ప్రభావం చూపలేక పోతోంది. అంబేద్కర్, రాజ్యాంగం పేరుతో కాంగ్రెస్ ఎంత రచ్చ చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అలాగే బిజెపి ఎత్తులన్నీ కాంగ్రెస్‌ను పెద్ద దెబ్బకొట్టేలా ఉంటాయి. ఇవేవీ పెద్దగా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. బీజేపీ కూటమి వరుస విజయాలు బిజెపిని తిన్నగా కూర్చోనివ్వడం లేదు. అందుకే పనిచేస్తోంది. వీటన్నింటిపై అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్రనాయకత్వాలతో ఎప్పటికప్పుడు వ్యూహాత్మకంగా ముందుకు తీసుకుని వెళ్లగలిగే నేతకావాలి. దక్షిణాదికి చెందిన నేతల్లో ఒకరిని కూడా





దక్షిణాదిలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. తమిళనాడు, కేరళలో త్వరలో ఎన్నికలు రానున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే బీజేపీతో చేతులు కలిపేందుకు ఆయా రాష్ట్రాల్లో చిన్నాచితక పార్టీలు క్యూ కడుతున్నాయి.ఢిల్లీ విజయం బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలకు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో మున్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేకపోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో ఉంది. అందుకే తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. అందుకే టిడిపితో కలిసి అధికారం పంచుకుంది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు దక్షిణాదిలో బిజెపికి తురుపు ముక్క కానున్నారు. ఆయన సనాతన ధర్మం పేరుతో చేస్తున్న యాత్రలకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో చర్చిస్తున్నారు. ఇలా ప్రతి అంశంపై చర్చించిన బీజేపీ పెద్దలు మార్గనిర్దేశనం చేయబోతున్నట్లు సమాచారం. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసి చూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు బిజెపి అధ్యక్షపదవికి ఎన్నిక జరగాల్సి ఉంది. బలమైన నేతకోసం గాలిస్తున్నారు. పార్టీని పరిశీంచే అవకాశం ఉంది. నిజానికి వెంకయ్యనాయుడు లాంటివారు పార్టీలో ఉండివుంటే అధ్యక్షపదవికి అవకాశం ఉండేది. దక్షిణాదిలో అలాంటి నేతలు లేరనే చెప్పాలి. తెలంగాణలో కూడా సమర్థుడైన, బలమైననేతను పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి ఉంది. నిజానికి బిజెపి ఇప్పుడు మైనార్టీలో ఉంది. ముందుగా మెజార్టీ సాధించే ప్రయత్నాలు చేయడానికి మోడీద్వయం ఆలోచనచేస్తూ ఉంటుంది. ఎన్‌డిఎగా ఉన్నప్పటికీ సొంత బలం కోసమే బిజెపి ప్రయత్నాలు చేస్తుంది. అది కూడా ఈ యేడు మొదలు పెట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. పార్టీని బలోపేతం చేయడం, అన్ని రాష్ట్రాల్లో అధికారం దక్కించు కోవడమే బిజెపి ముందున్న ప్రధాన లక్ష్యంగా చూడాలి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్, టీఎంసీ,డీఎంకే,ఎన్సీపీ, శివసేన ,ఎస్పీ, ఆర్జేడీ పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నాయి. హిందీ వ్యతిరేకతతో తమిళనాడు సిఎం స్టాలిన్ తన స్థానం పదిలం చేసుకునే పనిలో ఉన్నారు. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని చూస్తున్నా.. ఎవరికి కాలం కలసి రావడం లేదు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి. అయతే అది సాధ్యం కాదని ఇప్పటికే తేలింది.

# భారత్‌లో టెస్లా పరుగులు ఖాయం

### ముంబైలో తొలి షారూమ్ కోసం ఒప్పందం

ముంబైలో తన మొదటి షోరూమ్ కోసం ఒప్పందాన్ని ఖరారు చేయడంతో టెస్లా భారతదేశంలో ప్రారంభించటానికి దగ్గరగా ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతున్న ఈ సమయంలో కంపెనీకి ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఇటీవలి మీడియా నివేదికల ప్రకారం, టెస్లా ముంబైలోని ప్రధాన బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లో 4,000 చదరపు అడుగుల వాణిజ్య సముదాయాన్ని బుక్ చేసుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ షోరూమ్ టెస్లా తాజా ఎలక్ట్రిక్ మోడళ్లను ప్రదర్శిస్తుంది. టెస్లా నెలవారీ అద్దెను దాదాపు రూ.35 లక్షలు అంటే చదరపు అడుగుకు రూ.900 గా నిర్ణయించింది. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాలు. టెస్లా ఇప్పటికే ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండవ షోరూమ్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టెస్లా భారతదేశంలో తన ఉనికిని విస్తరించాలని

యోచిస్తోంది. అలాగే దీని కోసం కంపెనీ ఢిల్లీ, ముంబై, పూణెళి వంటి నగరాల్లో అనేక ప్రాంతాలను ఎంచుకోగా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ కంపెనీ తన మొదటి షోరూమ్‌ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ప్రారంభించాలని యోచిస్తోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలలో ఒకటి. దీనితో పాటు టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీలో తన షోరూమ్‌ను కూడా ప్రారంభించాలని యోచిస్తోంది. భారతదేశంలోకి టెస్లా

ప్రవేశం ఎలక్ట్రిక్ వాహన (ఇ÷ఎ) మార్కెట్‌లో పోటీని పెంచడమే కాకుండా భారతదేశ ఆటోమొబైల్ రంగానికి ఒక కొత్త విప్లవంగా కూడా నిరూపించుకోనుంది.టెస్లా మోడల్స్ భారతదేశంలో ప్రీమియం ఆఫర్‌లుగా ఉండనున్నాయి. ధరలు దాదాపు రూ. 21 లక్షల నుండి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

(ఆధ్యాత్మిక చింతన)

# భక్తులకు అండగా పరమాత్ముడు!

భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని అనంతమైన భగవత్తత్త్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు

మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్త్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు.



చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్త్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు. మానవుడు తాను

కల్పించుకొనే మానవ సంబంధాలనే భగవంతునితో కల్పించు కొని... తద్వారా భగవంతునికి మరింత చేరువ కాగలడు. భగవంతునితో అవిచ్ఛిన్నమైన నిరంతర సాన్నిహిత్యం కలిగిన నాడు మానవుడు నిత్యానంద స్థితిని చేరుకుంటాడు.

# మాడ్గుల మండలంలో రియాల్టర్ల ఇష్టారాజ్యం

## ఇరు వర్గాల వాదనతో నిలిచిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ...

## రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతన్నలు గంటల తరబడి పడిగాపులు..



మాడ్గుల మార్చి 05 (క్రైమ్ మిర్రర్):మాడ్గుల మండలం అన్నేబోయన పల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 92 లో సాగర్ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని తహసిల్దార్ తో బుధవారం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాదనకు దిగడంతో గంటల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది.ఫలితంగా రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి మాడ్గుల తాసిల్దార్ కార్యాలయంలో నెలకొందని వారు వాపోయారు.అన్నే బోయనపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 92 లో ఉన్న రెండు ఎకరాల 9 గుంటల భూమిలో నుండి గత కొన్ని సంవత్సరాల క్రితం జాతీయ రహదారి నిర్మాణం చేపట్టినా ధరణిలో అట్టి విస్తీర్ణాన్ని తొలగించకపోవడంతో పట్టే దారులైన ఆకుతోటపల్లి నరసింహ,పెరిటిపల్లి శ్రీనివాస్ పేరిట పాస్ బుక్కులు జారీ అయ్యాయి.కోట్ల రూపాయల విలువచేసే ఆ భూమిపై కన్నేసిన రియాల్టర్లు పట్టేదారులతో అగ్రిమెంట్ చేసుకుని మంగళవారం స్లాట్ బుక్ చేసి బుధవారం రిజిస్ట్రేషన్ కోసం తాహాసిల్దార్ కార్యాలయానికి వచ్చారు. అప్పటికే ఆ భూమి వివాదంలో ఉందని ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యే వరకు లావాదేవీలు నిలిపివేయాలని ఆ సర్వే నెంబర్ కు సమీప రైతులు కొంత మంది ఏసీపికి ఫిర్యాదు చేయడంతో తాహాసిల్దార్ వినయ్ సాగర్ విచారణ అనంతరం తదుపరి రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పడంతో రియాల్టర్లు తహసిల్దార్ తో గొడవకు దిగారు.భూమి వివాదంలో ఉందని రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు కాదని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తహ సిల్దార్ చెప్పడంతో చేసేది లేక రియల్టర్ లు వెనుతిరిగారు. దీంతో గంటల తరబడి రిజిస్ట్రేషన్ నిలిచిపోవడంతో రైతులు తమ పొలాలు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం రైతుల వినతి మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారి చేపట్టారు.ఏసీబీ దృష్టికి కొంతమంది రైతులు తీసుకుపోవడం వల్ల ఈ సమస్య బయటికి వచ్చింది కానీ ఇలాంటి సమస్యలు మాడ్గుల మండలంలో కోకొల్లలుగా ఉండడంతో పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సైతం కొనసాగినట్లు దీనికి పరిష్కారం మునుముందు భూభారతితో అయినా అవుతుందా అని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్...

### ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### పరీక్షా కేంద్రాల వద్ద 163 %దీచీూ%-2023 అమలు



**పెద్దపెల్లి క్రైమ్ మిర్రర్ :**బ్యూరోగోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ఓప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.



### పెద్దపల్లి జిల్లాడిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు మన మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ మరియు క్యాలెండర్ 2025 డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మేడం గారిచే ఆవిష్కరించడం జరిగింది

**పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఈ కార్యక్రమంలో జిల్లాప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరామ్ మరియు డాక్టర్ వాణిడాక్టర్ సుధాకర్ రెడ్డి డాక్టర్ రాజమౌళి మరియు రాష్ట్ర శాఖ నుండి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి శ్రీ బి దేవి సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియునూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ మరియు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు కే రమేష్ బి సాలమ్మ దయామణి కలిముద్దీన్ సువార్త సరస్వతి షీలా రాణి మరియు సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది

### ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి.... జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్




పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31 2025 నాటికి 90 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుఢ్య పరీక్షలనంతరం చేయబడుతుందని అన్నారు ఆసక్తి , అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**చౌటుప్పల్ మార్చి 05, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం ఎండి అలాంగిర్ (48), అను వ్యక్తి బీహార్ నుంచి వలస వచ్చి పోచంపల్లి మండలం, పిల్లాయిపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. 2025 ఫిబ్రవరి 17 న గువ్వలేటి గ్రామం వెల్డింగ్ షాప్ యజమాని యొక్క స్నేహితుని బైకు పై ఎవరికి చెప్పకుండా గువ్వలేటి గ్రామం నుండి దండు మల్కాపురం వచ్చి సుమారు ఉదయం 9:30 గంటలకు ఆందోల్ మైసమ్మ గుడి సమీపంలో గల టన్నేల్ దాటుతుండగా, అతని యొక్క బైక్ అదుపు తప్పి రాయిని ఎక్కించగా అతని తల పైభాగం టన్నేల్ పైభాగానికి తగిలి కింద పడగా, తలకు మెడకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఘట్‌కేసర్ గవర్నమెంట్ హాస్పటల్ తరలించారు. వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియపరిచారు. సమాచారం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు చేరుకొని వెంటనే మెరుగైన వైద్య చికిత్స కోసం అక్కడనుండి సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 04న మంగళవారం సుమారు రాత్రి 11:20 గంటలకు మృతి చెందినట్లు సిఐ తెలిపారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# విద్యార్థిని బలిగొన్న అమెరికా..

### దుండగుల కాల్పులు మృతి చెందిన తెలంగాణ యువకుడు.

### కేశంపేట లో అలుముకున్న విషాదఛాయలు.



కేశంపేట,(క్రైమ్ మిర్రర్):తమ కొడుకు ఉన్నత చదువులు చదువుకొని భారతదేశంతోపాటు తెలంగాణ రాష్ట్రానికి అటు గ్రామానికి, కుటుంబ సభ్యులకు మంచి పేరు తేవాలని ఆకాంక్ష ఆ తల్లిదండ్రులకు అడియాశలుగా మిగిలాయి తమ కొడుకు ఎమ్మెస్ చదవడానికి అగ్రరాజ్యమైన అమెరికా కు వెళ్లిన తమ కొడుకు దుండగులు జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడన్న మరణ వార్త వల్ల ఆ కుటుంబంలో తీరని శోఖాన్ని మిగలించింది. వివరాల్లోకెళితే రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంప రాఘవులు-రమాదేవి దంపతులకు కొడుకు ప్రవీణ్(27), కుమార్తె ఉన్నారు. కుమారుడు ప్రవీణ్ కొంతకాలం కిందట ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ విస్కాన్సిన్ మిల్వాంకిలో నివాసం ఉంటున్నాడు. అక్కడే యూనివర్సిటీలో ఎంఎస్ రెండో సంవత్సరం చదువుతున్నాడు.స్థానికంగా ఉండే ఓ స్టోర్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. అయితే, అతడు నివాసం ఉండే ఇంటి సమీపంలో బుధవారం దుండగులు కాల్పులు జరిపిన సంఘటనలో గంప ప్రవీణ్ అక్కడికక్కడే మరణించాడని అతని స్నేహితులు ఇండియాలోని కుటుంబసభ్యులకు తెలియజేశారు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రవీణ్ మృతితో కేశంపేట మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు



గండిపేట్(క్రైమ్ మిర్రర్): అక్రమంగా గంజాయి అమ్మకాలు చేపడుతున్న ఇద్దరిని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరెండెంటెంట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రదీప్‌కుమార్, గజన్‌లాల్ ఇద్దరు స్నేహితులు, వీరిద్దరూ కొన్ని రోజులుగా కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. జల్సాలకు అలవాటుపడి అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్మకాలపై దృష్టిసారించారు. గజన్‌లాల్ ఒడిశా నుంచి గంజాయిని తీసుకువచ్చి హైదరాబాద్‌లోని ప్రదీప్‌కు సరఫరా చేసేవాడు. ప్రదీప్ వాటిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి రూ.150లకు రిటైల్ షాపులలో అమ్మకాలు చేస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆదేశాలతో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎక్సై శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది ఫక్రుద్దీన్,న మల్లేష్, నెహ్రూ, గణేష్, నిఖిల్, సాయిశంకర్ ఆరాంఘర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వవహించారు. ఈ తనిఖీలలో గజన్‌లాల్, ప్రదీప్‌కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 2.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ గా శ్రీ పాల్ రెడ్డి గెలుపు పై సంబరాలు

### టి ఎస్ పి ఆర్ టి యు నాంపల్లి మండల శాఖ

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీ పాల్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచి నందున టి ఎస్ పి ఆర్ టి యు నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శ్రీ పాల్ రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసి, మిఠాయిలు పంపిణి చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు అన్ని శ్రీ పాల్ రెడ్డి పరిష్కరిస్తారని టి ఎస్ పి ఆర్ టి యు నాంపల్లి మండల రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు రఘువర్ధన్ రావు, బాలాజి, యుగేందర్, అరుణ్ కుమార్, కిరణ్ కుమార్, వెంకటయ్య, శ్రీధర్ రెడ్డి, ఇనాశమ్మ, సైదులు, యాదగిరి తదితరులు తెలియజేశారు.



# నిరుపేద యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్

## రూ.50 వేల విలువ చేసే పుస్తె మట్టెలు, చీరలు అందచేత






పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోరామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువతీ కట్టెకోల సాన్వి (రవళి) వివాహం గురువారం జరుగుతుండగా లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బుధవారం రూ.50వేలు విలువ చేసే రాత్రి పుస్తె మట్టెలు, పెళ్లి బట్టలు, వంట పాత్రలు అందచేశారు. రత్నపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు రవళి పరిస్థితి ని వివరించి పెళ్ళికి సహాయం చేయాల్సిందిగా పెద్దపల్లి లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువచ్చారు. పేదింటి అమ్మాయి తల్లి కూలీ పనిచేస్తు చదివించి పెళ్లి చేయాలనీ ఇబ్బందులు పడుతు సమాజం లోని దాతల సహాయం కోరడంతో లయన్స్ క్లబ్ పెద్దపల్లి వారు తమ ఉదారతను చాటుకొని ముందుకు వచ్చారు. ఈ విషయంలో వెంటనే స్పందించిన పెద్దపల్లి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో రూ.50 వేలు సేకరించి పుస్తె మట్టలు, కనకదుర్గ షాపింగ్ వారి సహకారంతో పెళ్లి బట్టలు, వంటపాత్రలను అందచేశారు. లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఇప్పటివరకు అనేకమంది నిరుపేదల పెళ్లిళ్లకు సహాయం చేసింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రామ్ కిషన్, రత్నపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ కావేటి రాజగోపాల్, లయన్ నల్ల రాజేందర్, లయన్ జక్కుల సాయిలు, సెంటినరి కాలనీ క్లబ్ ప్రెసిడెంట్ ముల్మూరి శ్రీనివాస్, పూజారి సౌమిత్రి కృష్ణ, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, కొప్పుల రవీందర్ రావు, పానగంటి వీరేశం,సందవేన కుమార్, మేకల మారుతీ, అసం తిరుపతి, జక్కుల ఆశాలు, ధర్మల సంజీవ్ కుమార్, కొండు వేణు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్ ఆచార్య బిరుదు పురస్కారం అందుకున్న కొండోజు నవీన్ కుమార్

### శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్థులు




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** హైద్రాబాద్ పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో బుదవారం రోజు స్పిచువల్ వేదిక్ ఆస్ట్రోలాజికల్ వాస్తు రిసెర్చ్ సర్వీస్ సెంటర్ తమిళనాడు నిర్వహించిన ఇంటర్నేషనల్ 2025 అవార్డ్స్ లో మునుగోడు మండల కేంద్రానికి ,ప్రాచీన శివరామ ఆలయం ప్రధాన అర్చకులు ,బ్రహ్మశ్రీ కోండోజు నవీన్ కుమార్ ఆచార్యులు జ్యోతిష్ ఆచార్య బిరుదు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట,జిల్లా,అర్చక సంఘం,గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# గొల్లపల్లి మోడల్ స్కూల్ లో పదవ తరగతి పరీక్ష రాయబోయే విద్యార్థిని ,విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ చిర్ర సతీష్...!



జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్): ఎస్ ఐ చిర్ర సతీష్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన, ఎలాంటి భయాందోళనలు లేకుండా, సానుకూల దృక్పథంతో, ప్రశాంతమైన ఆలోచనతో, మనోధైర్యంతో, విద్యార్థిని విద్యార్థులు అందరూ పరీక్షలకు హాజరై పరీక్షలు రాయాలని , పరీక్షలు విజయవంతంగా ముగించుకొని, ఉత్తీర్ణులై ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదగాలని సూచించినారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకర రవికుమార్, అధ్యాపక బృందం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్ డ్రైవర్ లు...

**దేవరకొండ టౌన్ మార్చి 05 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్, డ్రైవర్లు బస్సులో దొరికిన పర్సును అధికారులకు అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు. హైదరాబాద్ నుంచి కొండమల్లేపల్లికి ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడు తన పర్సును బస్సులో పోగొట్టుకున్నాడు. గమనించిన కండక్టర్ బుచ్చిరెడ్డి, డ్రైవర్ భోజ్య జాగ్రత్తగా భద్రపరిచి ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. స్టేషన్ మేనేజర్ దీప్ లాల్ విచారణ జరిపి బాధితునికి అప్పగించారు. పర్సులో రూ.14,500 నగదు ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. డిపో అధికారులు నిజాయితీ చాటుకున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు.




# మండల స్థాయి టాలెంట్ టెస్ట్ జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు




**చౌటుప్పల్ మార్చి 05, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం, భయాన్ని పోగొట్టడం కోసం చౌటుప్పల్ మండలంలో జరుగు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 9న ఆదివారం రోజున చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుపబోయే మండల స్థాయి ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ కరపత్రాలను విద్యార్థులతో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో రాబోయే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ధైర్యంగా రాసి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రుల కళల్ని నిలబెట్టాలని అన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. చదివే అన్నింటికీ మూలమని ఉన్నతంగా చదివి జీవితంలో మంచి స్థానంలో ఉండాలని అన్నారు. ఉన్న తక్కువ సమయాన్ని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ టాలెంట్ టెస్ట్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, మండల అధ్యక్షులు ప్రకాష్, మండల నాయకులు రవి, నందీశ్వర, అజయ్, శ్రీ వేదా, మౌనిక, నందిని, శివ, రఘుపతి, నందు తదితరులు పాల్గొన్నారు.




# కష్టంతో కాక ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు సాధించవచ్చు

### ఎంఈఓ బాలునాయక్

### పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రూ.5000 ప్రోత్సాహక బహుమతి జనయేత్రి ఫౌండేషన్

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణం బంగరుగడ్డ జడ్పి ఉన్నత పాఠశాలలో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫౌండేషన్ సభ్యులు ఫేరోజా పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ అధ్యక్షత వహించగా, మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్య ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన సాధనమని, దానివల్లనే కలలను సాకారం చేసుకోవచ్చని బాలునాయక్ విద్యార్థులకు సూచించారు. కష్టంతో కాక, ఇష్టంతో చదివితే విజయం సులభమవుతుందని ప్రేరేపించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన శిక్షణ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.జనయేత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడిన ఆయన, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఫౌండేషన్‌ను అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మునీర్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సహాయపడడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, పేదరికం ఉన్నత విద్యకు అడ్డుకావద్దని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ నాయక్, క్రైరలీ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ అహ్మద్ పాల్గొన్నారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు అహ్మద్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.5000 నగదు ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్, ఎల్లమ్మ, రజని, లక్ష్మి, శ్రీనివాసు, సైదిరెడ్డి, వెంకటయ్యతో పాటు విద్యార్థులు, జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు యాదగిరి, అమీర్ అలీ, షాహిర్, రఫీ, సీతారాం, హనుమంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే రాజమార్గం... నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రాజీమార్గమే రాజమార్గమని,వివాదాలను చక్కదిద్దుకోవడానికి లోక్ అదాలత్ అద్భుతమైన అవకాశమని నవాబ్ పేట్ మండల ఎస్సై అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పలు కేసులు రాజీ చేసుకునే విధంగా ఉన్నాయని ఉచిత న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8వ తేదీ వరకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఈ పరీక్షల కోసం పట్టణంలోని ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల్లో కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, కేఎల్ఎన్ బాలికల (సాకేత) జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక గురుకుల రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, శ్రీ గౌతమి జూనియర్ కళాశాల ఉన్నాయి.ఇంటర్ బోర్డు గతంలో అమలు చేసిన "ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు" నిబంధనను సడలించింది. తాజా మార్గదర్శకాలను అనుసరించి, పరీక్ష ప్రారంభమైన తొలి ఐదు నిమిషాల లోపు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను హాజరు కావడానికి అనుమతించారు.పరీక్ష కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా జరిగాయి. విద్యార్థులను క్రమంగా తనిఖీ చేసి లోనికి పంపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# క్రైమ్ మిర్రర్ కథనానికి....స్పందించిన పోలీసులు...









క్రైమ్ మిర్రర్

## చౌటుప్పల్ బస్ స్టాప్ లో పోలీసుల పహారా ఎక్కడ..??



**చౌటుప్పల్ మార్చి 02, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్థానిక బస్ స్టాప్ లో రాత్రి సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు రాత్రి ప్రయాణికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి . ప్రయాణికులు రాత్రి సమయంలో అనేక ప్రాంతాలకు బస్సులు బుక్ చేసుకుని బస్సు కోసం బస్ స్టాప్ వద్దకి రాగ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు, ప్రయాణికుల వద్ద నుండి మొబైల్ ఫోనులు, లగేజి లు దొంగిలిస్తున్నారని ప్రయాణికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి సమయంలో పోలీసుల పహారా లేకపోవడమే అందుకు కారణమని ప్రయాణికులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. వివిధ ప్రాంతాల, రాష్ట్రాల ప్రజలు చౌటుప్పల్ బస్ స్టాప్ వద్ద వారి వారి గమ్యస్థానాలకు వెళ్ళడానికి వేచి ఉండే సమయంలోనే ఈ సంఘటనలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో బస్టాండ్ ఆవరణలో పోలీసుల పహారా సరిగా లేకపోవడమే ఇందుకు కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్ స్టాప్ లో కొంతమంది మద్యం మత్తులో ప్రయాణికులను బెదిరించి మొబైల్ ఫోన్ లను దొంగిలించి అకౌంట్ లో ఉన్న డబ్బులు కాజేస్తున్న సంగతి విదితమే.. కాబట్టి ఇప్పటికైనా పోలీసులు స్పందించి బస్టాండ్ ఆవరణలో రాత్రివేళ పహారా నిర్వహించాలని ప్రజలు, ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బస్టాండ్ లో మరింత నిఘా పెంచుతాం: సిఐ మన్మథ కుమార్**



చౌటుప్పల్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో రాత్రి నుంచి ఉదయం వరకు పెట్రోలింగ్ వాహనం నిరంతరం అప్రమత్తంగా ఉంటుంది. ప్రయాణికుల కోరిక మేరకు మరింత నిఘా పెంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకుంటాం. రాత్రివేళ ప్రయాణం చేసే ప్రయాణికులకు ఇతర వ్యక్తుల నుంచి ఎటువంటి అసౌకర్యం కలిగిన, ప్రయాణికుల పట్ల బెదిరింపులకు పాల్పడిన వెంటనే 100కు ఫోన్ చేయాలని తెలిపారు.

03 Mar 2025 / Page 2
epaper.crimemirror.com

**చౌటుప్పల్ మార్చి 05, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ బస్ స్టాప్ లో పోలీసుల పహారా ఎక్కడ..?? అనే కథనానికి పోలీసులు స్పందించారు. క్రైమ్ మిర్రర్ దినపత్రికలో ఈ నెల 03న ప్రచురితమైన చౌటుప్పల్ బస్ స్టాప్ లో పోలీసుల పహారా ఎక్కడ..?? అనే వార్త శీర్షికకు చౌటుప్పల పోలీసులు స్పందించారు. ఈ సందర్భంగా సంబంధిత బస్ స్టాప్, బ్యాంకులు, ఏటీఎం లు, గ్రామాలు, వివిధ ప్రాంతాలలో పహార నిర్వహిస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ.. చౌటుప్పల్ బస్ స్టాప్ పరిసర ప్రాంతాల్లో రాత్రి నుండి ఉదయం వరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో, బ్యాంకులు, ఏటీఎం లు, వివిధ ప్రాంతాలలో కూడా పహార నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు, ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రయాణికుల కోరిక మేరకు మరింత నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు, ప్రజల కు ఇతర వ్యక్తుల నుండి ఏ విధమైన అసౌకర్యం కలిగితే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని, పోలిసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. బస్ స్టాప్ లో పహారా నిర్వహిస్తున్నందుకు ప్రయాణికులు, ప్రజలు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భయం వద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి

### జై భీమ్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పుర్ర బాబు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు రాస్తున్న ఇంటర్ విద్యార్థులు భయము లేకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కుసుమ సముద్రం గ్రామానికి చెందిన జై భీమ్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పుర్ర బాబు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని పర్ర , బాబు ఇంటర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పరీక్షలు అంటే భయపడవలసిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. అధ్యాపకులు, తల్లిదండ్రులు పరీక్షల పేరుతో తమ పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ, ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదవాలని వారి తల్లిదండ్రులకు కుల్కచర్ల మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ

### ప్రతి గ్రామంలో సిసి రోడ్ల మంజూరు

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా పేద ప్రజల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోని మహర్దాస వచ్చిందని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. మల్కాపూర్ గ్రామం నుంచి కామారం వరకు ఒక కోటి 25 లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును వారు ప్రారంభించారు. అలాగే బంగారం పల్లి గేటు నుంచి మల్కాపూర్ వరకు రెండు కోట్ల 25 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కిష్టంపల్లి గ్రామంలో 10 లక్షల భయంతో సీసీ రోడ్డు నిర్మాణము అలాగే ఇష్టం పల్లి గ్రామం నుండి తండా వరకు 63 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణాన్ని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పట్టి అశోక్ కుమార్, ఉమ్మడి కుల్కచర్ల మండలం పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి కృష్ణాజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేద ప్రజలకు ఒక వరం లాంటివి

### పరికి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేద ప్రజలకు ఒక వరం లాంటివని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలోని మరికల్ గ్రామంలోని రైతు వేదికలో పలు గ్రామాల చెందిన లబ్ధిదారులకు 10,01,160 విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని, గ్రామాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకమైన చొరవ తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. అతి తొందరలోనే గ్రామీణ ప్రాంతాలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అశోక్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, ఎస్టీ సెల్ నాయకులు గోపాల్ నాయక్, చౌడపూర్ మండల రెవెన్యూ అధికారి ప్రభులు, రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయం...కాంగ్రెస్ కు చెంపపెట్టు

### ఈవీఎం అయినా,బ్యాలెట్ అయినా బీజేపీదే గెలుపు

### పట్టభద్రులు,ఉపాధ్యాయులకు ధన్యవాదాలు

### మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రాంచందర్ రత్నం



చేవెళ్ల(క్రైమ్ మిర్రర్):రాష్ట్రంలో పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల పట్ల మోత్కుపల్లి గ్రామ మాజీసర్పంచ్ రాంచందర్(రత్నం) హర్షం వ్యక్తం చేశారు.పట్టభద్రుల తీర్పు సీఎం రేవంత్ రెడ్డి అహంకారానికి,కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని ఏద్దేవా చేశారు.బుధవారం ఆయన మాట్లాడుతూ...ప్రధానమంత్రి మోదీ మీద ఉన్న నమ్మకమే ఉత్తర తెలంగాణాలో బీజేపీ విజయానికి బాటలు వేసింది అనడానికి ఈ గెలుపే నిదర్శనమన్నారు.ఈవీఎంలు అయినా,బ్యాలెట్ అయినా విజయం బీజెపిదే అంటూ అభివర్ణించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు.బీజేపీ గెలుపుకు సహకరించిన పట్టభద్రులకు,ఉపాధ్యాయులకు రాంచందర్ ధన్యవాదములు చాటారు.



## కమాన్ పూర్ మండల కేంద్రంలో కమాన్ పూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారి గెలుపు కు భారీ సంబరాలు

పెద్దపెల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరోఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంచార్జ్ మచ్చగిరి రాము గారు మాట్లాడుతూ.... ఈ గెలుపు బిజెపి కార్యకర్తల శ్రమకు ఫలితం ఈ గెలుపు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త యొక్క కష్టం కాబట్టి ఈ గెలుపును కార్యకర్తలందరూ మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ గెలుపు సునాయాసంగా వచ్చింది కాదు. నాలుగు పూర్వ జిల్లాల కార్యకర్తలు శ్రమకు ఫలితంగా వచ్చింది కాబట్టి ఈ గెలుపు అనిర్వచనీయం. ఇదే ఊపుతో వచ్చే స్థానిక సంస్థల్లో ప్రతి ఒక్క కార్యకర్త అందరు కష్టపడి గెలవాలని అన్నారు.కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల అభ్యర్థి శ్రీ అంజిరెడ్డి గారిని గెలిపించిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదములు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలో గోల్కొండ కోట మీద కాషాయ జెండా ఎగిరే వరకు అందరం శ్రమిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## నేడు రావిర్యాల జన్నాయి గూడకు ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి రాక

### 12 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న శ్రీధర్ బాబు



**మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా ఇన్చార్జి, ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు శ్రీధర్ బాబు ఉదయం 9 గంటలకు తుక్కుగూడ చేరుకోనున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణులు తుక్కుగూడ ఓ ఆర్ ఆర్ చౌరస్తాకు ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని కే ఎల్ ఆర్ పిలుపునిచ్చారు.తుక్కుగూడ సమీపంలో డీసీపీ నూతన కార్యాలయానికి భూమి పూజ చేస్తారు అనంతరం మహేశ్వరం, కందుకూరు మండలాలకు కేటాయించిన రూ.12కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.(డీసీపీ కార్యాలయం వద్దే)-జెన్నాయిగూడలో లెన్స్ కార్ట్ కంపెనీకి కేటాయించిన 52 ఎకరాల్లో భూమిపూజలో మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్ పాల్గొంటారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### బైకు అదుపుతప్పి అనంత లోకాలకు

### ఇంకెంత మంది బలి....?

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి** నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో బైక్ అదుపు తప్పి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. నాంపల్లి కేంద్రానికి చెందిన పూల సత్తయ్య, సత్తమ్మ కుమారుడు రవి స్థానికులు గుర్తించినట్లు తెలిపారు. రవి వారి భార్యతో సహా వట్టి పల్లి వద్ద బత్తాయి తోట పనులు ముగించుకుని తన స్వగ్రామమైన నాంపల్లి కి బుధవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో బైక్ పై తిరిగి వచ్చే క్రమంలో వడ్డేపల్లి లో రోడ్డు మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడటంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో మర్రి గూడెం ప్రభుత్వ హాస్పిటల్ తరలించడం జరిగిందని, గతంలోనే ఈ మూల మలుపు వద్ద ఓవర్ స్పీడ్ తో కొంతమంది, యాక్సిడెంట్స్ కొంతమంది ప్రాణాలు కోల్పోయారని, మరి కొంతమంది గాయాలతో ప్రాణాలతో బయట పడ్డారని అన్నారు. ఈ విషయం పై అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి కూడా గతంలో తీసుకు వెళ్లడం జరిగిందని, అయినా ఈ ప్రమాద మూల విషయంపై అధికారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ మూల మలుపు ఇంకా ఎంత మందిని బల్లి తీసుకుంటుందోనని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూల మలుపు వద్ద హెచ్చరిక లాంటి బోర్డు నాటాలని స్థానిక కోరుతున్నారు.



# ఆచంట అల్విదా

### టీటీకి శరత్ కమల్ గుడ్‌బై.. సుదీర్ఘ కెరీర్‌కు రిటైర్మెంట్



చెన్నై: భారత టేబుల్ టెన్నిస్ దిగ్గజం, ఐదుసార్లు ఒలింపియన్ ఆచంట శరత్ కమల్ తన 22 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు. 42 ఏండ్ల వయసులోనూ కుర్రాళ్లతో కలిసి టీటీ లీగ్‌లలో పోటీ పడుతున్న శరత్.. ఈనెల చివర్లో చెన్నై వేదికగా జరుగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) తన కెరీర్‌లో చివరి టోర్నీ అని ప్రకటించాడు. 1982లో చెన్నైలోని ఓ తెలుగు కుటుంబంలో పుట్టిన శరత్.. రెండేండ్లకే రాకెట్ పట్టి చిన్ననాటి నుంచే ఆటపై మక్కువ పెంచుకున్నాడు. 20 ఏండ్లకే (2002లో) జాతీయ జట్టులోకి అరంగేట్రం చేసిన అతడు.. సుదీర్ఘ కెరీర్‌లో భారత టేబుల్ టెన్నిస్ ముఖచిత్రంగా ఎదిగాడు. 22 ఏండ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో అతడు ఏడు కామన్వెల్త్ స్వర్ణాలు నెగ్గడంతో పాటు మూడు రజతాలు, మూడు కాంస్యాలు సాధించాడు. ఆసియా క్రీడల్లో రెండు కాంస్యాలు, ఆసియా చాంపియన్‌షిప్‌లో నాలుగు సార్లు కంచు మోత మోగించాడు.పదిసార్లు నేషనల్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నాడు. 2004, 2008, 2016, 2020, 2024 ఒలింపిక్స్‌లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన శరత్ స్పందిస్తూ.. 'రెండేండ్ల వయసున్నప్పుడు నేను మొదటిసారిగా రాకెట్ పట్టుకున్నా. కానీ అదే నా కెరీర్ అవుతుందని అప్పుడు నాకు తెలియలేదు. నేను ఆట నుంచి పూర్తిగా వైదొలుగుతున్నానని చెప్పట్లేదు కానీ నా రాకెట్, తలకు కట్టుకునే బ్యాండ్‌కు కాస్త రెస్ట్ ఇస్తున్నా. నా కెరీర్‌ను ప్రారంభించిన చోటే (చెన్నై) ముగించాలనుకుంటున్నా' అని రాసుకొచ్చాడు.



## శ్రీకాంత్, ప్రణయ్ శుభారంభం

తొలి రౌండ్‌లో కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, అయూశ్ శెట్టి గెలిచి ముందంజ వేయగా కిరణ్ జార్జి, మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా పోరాటం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ 21-19, 21-14తో టకహాషి (జపాన్)ను ఓడించగా ప్రణయ్ 21-11, 20-22, 21-9తో వాంగ్ జు (చైనీస్ తైపీ)పై గెలిచాడు.

## వన్డేలకు స్మిత్ వీడ్కోలు

### టెస్టులు, టీ20లలో కొనసాగుతానని వెల్లడి



దుబాయ్: ఆధునిక క్రికెట్‌లో ఫ్యాబ్-4 క్రికెటర్ల జాబితాలో ఒకడిగా గుర్తింపు దక్కించుకున్న ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ స్టీవ్ స్మిత్ వన్డేలకు వీడ్కోలు పలికాడు. చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌తో ముగిసిన తొలి సెమీస్‌లో ఓటమి తర్వాత స్మిత్ తన నిర్ణయాన్ని ప్రకటించాడు. 35 ఏండ్ల స్మిత్.. తన సుదీర్ఘ కెరీర్‌లో 170 వన్డేలు ఆడి 43.08 సగటుతో 5,800 పరుగులు చేశాడు. ఇందులో 12 శతకాలు, 35 అర్ధ శతకాలున్నాయి. గత దశాబ్దంన్నర కాలంలో ఆస్ట్రేలియా మిడిలార్డర్‌లో అత్యంత నమ్మదగిన బ్యాటర్‌గా పేరున్న అతడు.. వన్డేలకు వీడ్కోలు పలికినా టెస్టులు, టీ20లలో కొనసాగనున్నాడు. 2010లో లెగ్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన స్మిత్.. ఆస్ట్రేలియా గెలిచిన 2015, 2023 వన్డే ప్రపంచకప్ జట్లలో సభ్యుడిగా ఉన్నాడు. ఫామ్‌తో సంబంధం లేకుండా రాణించే స్మిత్.. మైఖేల్ క్లార్క్ నుంచి 2015లో వన్డే జట్టు పగ్గాలను అందుకుని ఆసీస్‌కు 64 మ్యాచ్‌లలో సారథిగా వ్యవహరించాడు.తాజాగా ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయం నేపథ్యంలో స్మిత్.. చాంపియన్స్ ట్రోఫీలో కెప్టెన్సీ బాధ్యతలు మోశాడు. రిటైర్మెంట్‌పై స్మిత్ స్పందిస్తూ.. 'ఇది గొప్ప ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతీ క్షణాన్నీ ఆస్వాదించా. ఈ ఫార్మాట్‌లో నాకు ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలున్నాయి. రెండు వరల్డ్ కప్‌లు నెగ్గిన జట్లలో సభ్యుడిగా ఉన్నా. ఇప్పుడు నా దృష్టంతా టెస్టు క్రికెట్ మీదే. నా మొదటి ప్రాధాన్యం టెస్టులే' అని తెలిపాడు. స్మిత్ నిర్ణయం అనంతరం క్రికెట్ ఆస్ట్రేలియాతో పాటు ఆసీస్ దిగ్గజాలు అతడి సేవలను కొనియాడారు.

# ఫైనల్‌కు కివీస్

### దక్షిణాఫ్రికాపై ఘనవిజయం

### టైటిల్ పోరులో భారత్‌తో ఢీ

### రచిన్, విలియమ్సన్ సెంచరీలు

### మిల్లర్ మెరుపులు వృథా



లాహోర్: ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌తో తలపడే ప్రత్యర్థి తేలిపోయింది. లాహోర్ వేదికగా ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి టీమ్‌ఇండియాతో టైటిల్ పోరుకు సిద్ధమైంది. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగుల రికార్డు (ఈ టోర్నీలో ఇదే అత్యుత్తమం) స్కోరు చేసింది. అద్భుత ఫామ్‌లో ఉన్న రచిన్ రవీంద్ర (101 బంతుల్లో 108, 13 ఫోర్లు, 1 సిక్స్), కేన్ విలియమ్సన్ (94 బంతుల్లో 102, 10 ఫోర్లు, 2 సిక్సర్లు) శతకాలతో చెలరేగారు. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా.. 312/9 వద్దే ఆగిపోయింది. డేవిడ్ మిల్లర్ (67 బంతుల్లో 100 నాటౌట్, 10 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపు శతకంతో మెరిసినా వాన్‌డర్ డసెన్ (66 బంతుల్లో 69, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), బవుమా (71 బంతుల్లో 56, 4 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా సఫారీలను విజయతీరాలకు చేర్చలేదు. కివీస్ సారథి మిచెల్ శాంట్నర్ (3/43) సఫారీలను కట్టడి చేశాడు. రచిన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.



#### రచిన్, విలియమ్సన్ శతకాల హోరు

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న శాంట్నర్ నమ్మకాన్ని నిలబెడుతూ కివీస్ ఓపెనర్లు రచిన్, యంగ్ (21) ఆ జట్టుకు మంచి ఆరంభమే అందించారు. ఆ జట్టు 48 పరుగుల వద్ద ఎంగిడి.. యంగ్‌ను ఔట్ చేయడంతో కివీస్ తొలి వికెట్ కోల్పోయింది. కానీ ఆ తర్వాత సఫారీ బౌలర్లు వికెట్ తీయడానికి సుమారు 25 ఓవర్లు వేచి చూడాల్సి వచ్చింది. యంగ్ స్థానంలో వచ్చిన విలియమ్సన్‌తో కలిసి రచిన్ రవీంద్ర సఫారీ బౌలర్లను ఆటాడుకున్నాడు. ఎంగిడి, రబాడా, మహారాజ్, జాన్సెన్‌ను దీటుగా ఎదుర్కున్నాడు. 93 బంతుల్లో తన కెరీర్‌లో ఐదో శతకాన్ని అందుకున్న రచిన్‌ను రబాడా పెవిలియన్‌కు పంపడంతో 164 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 40వ ఓవర్లో విలియమ్సన్ వన్డేలలో 15వ శతకాన్ని నమోదుచేశాడు. అదే ఓవర్లో అతడు నిష్క్రమించినా ఆఖర్లో మిచెల్ (49), ఫిలిప్స్ (49 నాటౌట్) ధాటిగా ఆడటంతో కివీస్ భారీ స్కోరు సాధించింది.

#### మిల్లర్ మెరుపులు వృథా

భారీ ఛేదనలో సౌతాఫ్రికా 5వ ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది. కానీ బవుమా, డసెన్ పోరాటం ఆ జట్టుకు ఆశలు కల్పించింది. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 105 పరుగులు జోడించారు. అయితే కివీస్ సారథి శాంట్నర్.. సఫారీలను కోలుకోలేని దెబ్బకొట్టాడు. 23వ ఓవర్లో బవుమాను ఔట్ చేసిన అతడు.. 27వ ఓవర్లో డసెన్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. తన తర్వాతి ఓవర్లో అతడు.. ప్రమాదకర క్లాసెన్ (3)ను ఔట్ చేయడంతో సఫారీల ఆశలు ఆవిరయ్యాయి. మార్క్రమ్ (31) నిరాశపరిచినా ఆఖర్లో మిల్లర్ పోరాటం దక్షిణాఫ్రికా ఓటమి అంతరాన్ని తగ్గించినా అతడి ఇన్నింగ్స్ మాత్రం ప్రేక్షకులను అలరించింది.

**సంక్షిప్త స్కోర్లు**

న్యూజిలాండ్: 50 ఓవర్లలో 362/6 (రచిన్ 108, విలియమ్సన్ 102, ఎంగిడి 3/72, రబాడా 2/70)బీ దక్షిణాఫ్రికా: 50 ఓవర్లలో 312/9 (మిల్లర్ 100 నాటౌట్, డసెన్ 69, శాంట్నర్ 3/43, ఫిలిప్స్ 2/27)

#### భారత్ X కివీస్

ఈనెల 9న దుబాయ్‌లో జరుగనున్న చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి సెమీస్‌లో టీమ్‌ఇండియా.. ఆస్ట్రేలియాను ఓడించగా కివీస్.. సౌతాఫ్రికాను చిత్తుచేసి టైటిల్ పోరుకు సిద్ధమైంది. ఈ రెండు జట్లూ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా 2000 ఎడిషన్ తుదిపోరులో ముఖాముఖి తలపడగా అందులో కివీస్‌దే పైచేయి అయింది. 2021 ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్‌లోనూ భారత్‌కు పరాభవం తప్పలేదు. 2019 వన్డే ప్రపంచకప్‌లో సెమీస్ పోరు సందర్భంగా ధోనీ రనౌట్ ఇప్పటికీ భారత అభిమానులకు మరిచిపోలేని పీడకలే. మరి దుబాయ్‌లో అదృష్టం ఎవరిని వరించేనో?




## సింగిల్ ఛార్జ్‌తో 800 కిమీ రేంజ్: ఈ కారు ధర ఎంతంటే..

చైనా ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ 'షియోమీ' గురువారం తన లగ్జరీ ఎలక్ట్రిక్ సెడాన్ 'ఎస్‌యూ7' అల్ట్రా ధరలను ప్రకటించింది. ఈ కారు కోసం బుకింగ్స్ అక్టోబర్ చివరి నాటికి ప్రారంభమవుతాయని వెల్లడించింది.కంపెనీ తన షియోమీ ఎస్‌యూ7 అల్ట్రా ధరలను 529900 యువాన్స్ (సుమారు రూ. 63 లక్షల కంటే ఎక్కువ)గా ప్రకరించింది. సంస్థ ఇప్పటికే మార్చి నెలలో.. చైనాలో ఈ కారు డెలివరీలను ప్రారంభించింది. దీనికి అక్కడ మంచి ఆదరణ కూడా లభించిందని సంస్థ వెల్లడించింది. షియోమీ ఎస్‌యూ7 ఎలక్ట్రిక్ కారు రెండు వేరియంట్లలో లభిస్తుంది. బేస్ వేరియంట్ ఒక ఛార్జ్‌పై 668 కిమీ రేంజ్ అందిస్తే.. టాప్ వేరియంట్ 800 కిమీ కంటే ఎక్కువ రేంజ్ అందిస్తుంది. ఈ కారు సూపర్ ఎలక్ట్రిక్ మోటార్ టెక్నాలజీని పొందుతుంది. కాబట్టి అత్యుత్తమ పనితీరును అందిస్తుంది.చూడటానికి బీవైడీ సీల్ మాదిరిగా ఉండే ఈ కారు.. ఏరోడైనమిక్ డిజైన్ పొందుతుంది. కాబట్టి ఇది మినిమలిస్టిక్ లేఅవుట్‌తో ఒక పెద్ద టచ్‌స్క్రీన్ సెంటర్ స్టేజ్, ఒక డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, పెద్ద హెడ్స్-అప్ డిస్‌ప్లే, పనోరమిక్ రూఫ్ వంటివి పొందుతుంది.



# ఎక్కువమంది ఆ బ్రాండ్ కార్లనే కొనేస్తున్నారు



### స్వల్పంగా పెరిగిన మారుతీ సుజుకీ సేల్స్

### మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా రెండంకెల వృద్ధి

### నెమ్మదించిన హ్యుందాయ్, టాటా మోటార్స్

ముంబై: వాహన కంపెనీల విక్రయాలు ఎగుమతులతో కలుపుకుని ఫిబ్రవరిలో ఆశాజనకంగా నమోదయ్యాయి. ప్యాసింజర్స్ వెహికిల్స్ తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ స్వల్ప వృద్ధితో సరిపెట్టుకుంది. డిమాండ్ స్తబ్ధుగా ఉండడంతో హ్యుందాయ్, టాటా మోటార్స్ వాహన అమ్మకాలు నెమ్మదించాయి. ఎస్‌యూవీలు, ఎంపీవీ మోడళ్లకు గిరాకీ లభించడంతో మహీంద్రా అండ్ మహీంద్రా, టయోటా కిర్లోస్కర్ మోటార్ వాహన విక్రయాలు గత నెలలో రెండంకెల వృద్ధి సాధించాయి.మారుతీ సుజుకీ దేశీయంగా గత నెలలో 1,60,791 యూనిట్ల వాహనాలు విక్రయించింది. గత ఏడాది ఫిబ్రవరిలో ఈ సంఖ్య 1,60,271 యూనిట్లు. చిన్న కార్ల విభాగంలో ఆల్టో, ఎస్-ప్రెస్సో విక్రయాలు 14,782 నుంచి 10,226 యూనిట్లకు తగ్గాయి. కాంపాక్ట్ కార్ల విభాగంలో బాలెనో, సెలెరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, వేగన్-ఆర్ అమ్మకాలు 71,627 నుంచి 72,942 యూనిట్లకు పెరిగాయి. యుటిలిటీ వాహన విభాగంలోని బ్రెజ్జా, గ్రాండ్ విటారా, ఎర్టిగా, ఎక్స్‌ఎల్6 విక్రయాలు 61,234 నుంచి 65,033 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు కలుపుకొని ఈ ఫిబ్రవరిలో కంపెనీ 1,99,400 యూనిట్ల వాహనాలు విక్రయించింది. హ్యుండై మోటార్ ఇండియా మొత్తం వాహన విక్రయాలు 3% క్షీణించి 58,727 యూనిట్లకు వచ్చి చేరాయి. దేశీయంగా భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ.. కేంద్ర బడ్జెట్ 2025లో ప్రతిపాదిత పన్ను సంస్కరణలు, మెరుగైన ద్రవ్య లభ్యత మార్కెట్‌కు అవసరమైన డిమాండ్‌ను అందిస్తాయని ఆశావాదంగా ఉన్నాం' అని కంపెనీ సీఈవో తరుణ్ గర్గ్ అన్నారు.

## లగ్జరీ రియల్ ఎస్టేట్.. మంచి లాభాలకు ఇదే రూట్!

అస్థిరత, వేగంగా మారుతున్న మార్కెట్ యుగంలో పెట్టుబడులకు ఆశించిన లాభాలు రావాలంటే వ్యూహాత్మక, వైవిధ్యభరిత ఇన్వెస్ట్‌మెంట్స్ చేయాలి. పెట్టుబడి సాధనాలలో రియల్ ఎస్టేట్ దీర్ఘకాలిక సంపద సృష్టి సాధనంగా మారింది. ఇందులోనూ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గం.వైవిధ్యభరితమైన పెట్టుబడులతో రిస్క్ తక్కువగా ఉండటమే కాకుండా స్థిరమైన, నిరంతర లాభాలను అందుకోవచ్చు. పన్ను ప్రయోజనాలతో పాటు దీర్ఘకాల మూలధన లాభాలు అందుతాయి. సాంప్రదాయ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో మార్కెట్ హెచ్చుతగ్గులు పెట్టుబడిదారులను అనిశ్చితిలోకి నెట్టేసే భయాందోళనలు కలిగిస్తుంది. ఇలాంటి ప్రతికూల సమయంలో లగ్జరీ రియల్టీ పెట్టుబడులు తక్కువ అస్థిరత, స్థిరమైన, సమతుల్య పెట్టుబడి విధానంతో మార్కెట్ గందరగోళ పరిస్థితుల నుంచి బయటపడవచ్చు.మార్కెట్ సెంటిమెంట్‌పై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. అద్దె ఆదాయం, నిరంతర నగదు ప్రవాహం ఉంటుంది. నివాస, వాణిజ్య, రిటైల్ ఇలా ప్రాపర్టీ రకాలు, ప్రాంతాలను బట్టి ఆదాయ వృద్ధిలో ప్రయోజనాలను అందుకోవచ్చు. పెట్టుబడులకు భద్రతతో పాటు దీర్ఘకాలిక రాబడులు ఉంటాయి. ద్రవ్యోల్బణం కాలక్రమేణా పెట్టుబడుల విలువలను తగ్గిస్తుంది. కానీ, స్థిరాస్తి రంగంలో పెట్టుబడులపై చాలా కాలంగా ద్రవ్యోల్బణ ఒత్తిడి లేదు. వినియోగదారుల ధరలు పెరిగే కొద్దీ స్థిరాస్తి విలువ



కూడా పెరుగుతుంది. స్థిరాస్తి రంగంలో పెట్టుబడులపై దీర్ఘకాలిక మూలధన లాభాలను అందుకోవచ్చు. 2021లో 200 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత రియల్ ఎస్టేట్ మార్కెట్ 2030 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్ అంచనా వేసింది.



## ఈవీ ఆఫర్..

## రూ.40,000 క్యాష్‌బ్యాక్!

దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్ మేకర్లలో ఒకటైన ప్యూర్ ఈవీ తమ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పెంచుకునేందుకు సరికొత్త ఆఫర్‌ను ప్రకటించింది. రాబోయే పండుగ సీజన్‌లో కస్టమర్లను ఆకట్టుకునేందుకు 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' % 10) రిఫరల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు కంపెనీ వెల్లడించింది.

**ప్రోగ్రామ్ వివరాలు**

ప్యూర్ పర్ఫెక్ట్ 10 రిఫరల్ ప్రోగ్రామ్ ఇప్పటికే ఉన్న ప్యూర్ ఈవీ కస్టమర్లందరితోపాటు మార్చి 31 నాటికి లేదా సంబంధిత అవుట్‌లెట్లలో స్టాక్స్ ఉన్నంత వరకూ ప్యూర్ ఈవీ వాహనాన్ని కొనుగోలు చేసే కొత్త కస్టమర్లకు కూడా అందుబాటులో ఉంటుంది. ఈ స్కీమ్ కింద కస్టమర్లు ఈవీ వాహనాన్ని కొనుగోలు చేసే తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు రెఫర్ చేయడం ద్వారా రూ.40,000 వరకు క్యాష్ బ్యాక్ రివార్డులను పొందవచ్చు.

**ఇది ఎలా పనిచేస్తుందంటే..**

ఇప్పటికే ఉన్న కొత్త ప్యూర్ ఈవీ వినియోగదారులతోపాటు కొత్త కస్టమర్లకు వారి రిజిస్టర్డ్ వాట్సాప్ నంబర్ ద్వారా 10 ప్రత్యేక రిఫరల్ కోడ్‌లు అందుతాయి. రిఫరర్ కొనుగోలుకు దారితీసే ప్రతి విజయవంతమైన రిఫరెన్స్ కు రూ.4,000 చొప్పున క్యాష్ బ్యాక్ వోచర్లను అందుకుంటారు. ఇలా గరిష్టంగా పది మందికి రెఫర్ చేసి వారు వాహనాన్ని కొనుగోలు చేస్తే రూ.40,000 వరకూ క్యాష్ బ్యాక్ వోచర్లు లభిస్తాయి. రిఫరల్స్ ద్వారా సంపాదించిన క్యాష్ బ్యాక్ వోచర్లను భవిష్యత్ సర్వీస్, స్పేర్ పార్ట్స్ అవసరాల కోసం ఉపయోగించవచ్చు. అలాగే వాహన అప్‌గ్రేడ్‌లు, ఎక్స్ఛేంజ్, బ్యాటరీ ఎక్స్ఛేంజ్ ఆఫర్ల కోసం కూడా వీటిని వినియోగించుకోవచ్చు. లేదా తమవారెవరైనా ప్యూర్ ఈవీ వాహనం కొనుగోలు చేసినప్పుడు ప్రత్యక్ష నగదు డిస్కౌంట్లను పొందవచ్చు."మా ప్రతి ప్రయత్నంలోనూ కస్టమర్లు మా హృదయంలో ఉంటారు. ఈ ప్రత్యేక రిఫరల్ కార్యక్రమంతో వారి పండుగ వేడుకలకు మరింత ఆనందాన్ని జోడించాలనుకుంటున్నాము. ఈ చొరవ మా కస్టమర్ల విశ్వాసం, విశ్వసనీయతకు ప్రతిఫలం ఇవ్వడమే కాకుండా ప్యూర్ ఈవీ అనుభవాన్ని వారి ప్రియమైనవారితో పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది" అని ప్యూర్ ఈవీ సహ వ్యవస్థాపకుడు, సీఈవో రోహిత్ వడేరా పేర్కొన్నారు.



## కో-వర్కింగ్‌కు డిమాండ్.. స్టార్టప్స్‌తో పాటు ప్రధాన కంపెనీలు కూడా..

కరోనా తర్వాతి నుంచి కో-వర్కింగ్ స్పేస్‌కు డిమాండ్ పెరిగింది. స్టార్టప్స్‌తో పాటు ప్రధాన కంపెనీలు కూడా ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్‌ల నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాయి. దీంతో దేశంలోని ఏడు ప్రధాన నగరాలలో ప్రతి ఏటా కో -వర్కింగ్ స్పేస్ లావాదేవీల వాటా 20 శాతానికి పైగా ఉంటుంది.కో-వర్కింగ్ స్పేస్ డిమాండ్‌కు ప్రధాన కారణం సిటీ సెంటర్లు లేదా ప్రధాన ఉపాధి కేంద్రాలలో మాత్రమే కాకుండా నగర వ్యాప్తంగా విస్తరించి ఉండటమే.. అభివృద్ధి చెందుతున్న కొత్త ఏరియాలు, శివారు ప్రాంతాలు, గృహ సముదాయాలకు చేరువలో ఈ సెంటర్లు ఉంటున్నాయి. అలాగే ప్రధాన మెట్రో నగరాలలో షాపింగ్ మాల్స్, హోటళ్లలోనూ ఫ్లెక్సిబుల్ స్పేస్‌లు అందుబాటులోకి వచ్చాయి.దీంతో చాలా కంపెనీలు ఉద్యోగుల గృహాలకు చేరువలో ఉండే కో-వర్కింగ్ స్పేస్‌లను తీసుకొని కార్యకలాపాలు సాగిస్తున్నాయని అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పూరీ తెలిపారు. అలాగే ఫ్లెకిబుల్ ఆఫీస్ స్పేస్ అద్దె కూడా సాధారణ ఆఫీసు స్పేస్ రెంట్స్‌కు సమానంగా ఉండటం, రెగ్యులర్ ఆఫీసు స్పేస్‌కు ఉండే 3-4 ఏళ్ల లాకిన్ పీరియడ్‌తో పోలిస్తే కో%-%వర్కింగ్ స్పేస్‌కు కాల పరిమితి ఉండకపోవటం వంటివి కూడా కంపెనీల ఆకర్షణకు కారణాలని ఆయన పేర్కొన్నారు.

## రోహిత్ శర్మ అపార్ట్‌మెంట్ అద్దె ఎంతంటే..?

సొంతంగా అపార్ట్‌మెంట్ కొనుగోలు చేసి చాలామంది అద్దెలతోనే రూ.వేలు సంపాదిస్తున్నారు. విభిన్న రంగాల్లో తాము సంపాదించిన డబ్బంతా రియల్టీలో పెట్టుబడిగా పెట్టి రెగ్యులర్ ఇన్‌కమ్‌గా మలుచుకుంటున్నారు. తమ స్థాయికి తగినట్లు దాదాపు చాలామంది ఈ వ్యాపారంలో రాణిస్తున్నారు. అలాంటివారిలో ప్రముఖ భారత క్రికెటర్ రోహిత్ శర్మ ఏమీ తీసిపోలేదు. ముంబయిలోని లోయర్ పరేల్‌లో ఉన్న తన విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను ఇటీవల నెలకు రూ. 2.6 లక్షలకు లీజుకు ఇచ్చారు. జనవరి 2025లో నమోదైన ఈ రియల్టీ లావాదేవీకి సంబంధించిన వివరాలను స్క్వేర్ యార్డ్స్ విడుదల చేసింది.మాక్రోటెక్ డెవలపర్స్ లిమిటెడ్ (లోధా గ్రూప్) అభివృద్ధి చేసిన హై-ఎండ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'లోధా మార్క్విస్-ది పార్క్'లో ఈ అపార్ట్‌మెంట్ ఉంది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ), నారిమన్ పాయింట్ వంటి ప్రధాన వ్యాపార ప్రాంతాలకు సమీపంలో ఉండడంతో భారీగా డిమాండ్ ఏర్పడింది. రోహిత్ శర్మకు చెందిన ఈ ప్రాపర్టీలో 1,298 చదరపు అడుగుల కార్పెట్ ఏరియా, రెండు కార్ పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. రోహిత్, అతని తండ్రి గురునాథ్ శర్మ 2013 మార్చిలో రూ. 5.46 కోట్లకు ఈ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. స్క్వేర్ యార్డ్స్ వివరాల ప్రకారం ప్రస్తుత అద్దె ఆదాయం నెలకు రూ. 2.6 లక్షలుగా ఉంది. ఇది 6 శాతం అద్దె రాబడిని ప్రతిబింబిస్తుంది. లోధా మార్క్విస్-ది పార్క్‌లో శర్మ కుటుంబానికి ఉన్న ఆస్తి ఇది ఒక్కటి మాత్రమే కాదు. మరో అపార్ట్‌మెంట్‌ను కూడా కొనుగోలు చేశారు. దీన్ని 2024 అక్టోబర్‌లో నెలకు రూ. 2.65 లక్షలకు అద్దెకు ఇచ్చారు. ఇది ముంబై రియల్



ఎస్టేట్ మార్కెట్‌లో వ్యూహాత్మక పెట్టుబడులను హైలైట్ చేస్తుంది. ముంబయి భౌగోళిక పరిమితులు రియల్టీ రంగాన్ని భారీగా పెంచుతున్నాయి. ఒక వైపు అరేబియా సముద్రం ఉండడం, మరోవైపు విస్తరణకు పరిమిత భూమి ఉండడం ప్రాపర్టీ ధరల పెరుగుదలకు కారణమవుతుంది. ప్రధాన ఆర్థిక కేంద్రంగా, మెరుగైన ఉద్యోగ అవకాశాలు, జీవన ప్రమాణాలను కోరుకునే ప్రజలను ముంబయి ఆకర్షిస్తుంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) వంటి అనేక బహుళజాతి సంస్థలు, ఆర్థిక సంస్థలకు పుట్టినిల్లు ముంబయి. వృత్తి నిపుణులు, విద్యార్థులు, ప్రవాసుల రాక కారణంగా అద్దె ఆస్తులకు డిమాండ్ ఎక్కువగా ఉంది. దక్షిణ ముంబయి, బాంద్రా, అంధేరి, పొవాయ్ వంటి ప్రాంతాల్లో అద్దె భారీగా ఉంటుంది.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.



## ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం.



## 15 ఏళ్లలో ప్రేమ, పెళ్లి, విడాకులు

### సమంత సినీజీవితంలో ఎన్నో మలుపులు

టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. స్టార్ హీరోయిన్‌గా ఓ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకున్న ఈ భామ ఆ తర్వాత నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సంసారం సజావుగా సాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి అతని నుండి విడిపోయింది. ఇక ప్రస్తుతం సింగిల్‌గా ఉంటుంది. ఇక చైతూ నుండి విడిపోయిన తర్వాత సమంతకి మయోసైటిస్ అనే వ్యాధి బయటపడింది. చాలా రోజుల పాటు ఈ వ్యాధితో బాధపడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే చివరికి ఆ వ్యాధితో ధీటుగా ఎదుర్కొని మళ్లీ సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. అయితే సమంత సినిమాల్లోకి వచ్చి 15 ఏళ్లు పూర్తయ్యాయి. 2010లో విడుదలైన ఏ మాయ చేసావే సినిమా ద్వారా సమంత ఆరంగేట్రం చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 26,2010న విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో సమంతతో చైతూ జంటగా నటించాడు. ఈ మూవీ సమయంలోనే వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని టాక్. అయితే ఏ మాయ చేశావే సినిమా విడుదలై 15 ఏళ్లు కావడంతో, సమంత సినీ జర్నీ కూడా 15 ఏళ్లు పూర్తి అయింది. ఈ సినీ ప్రయాణంలో సమంత.. అల్లు అర్జున్, ఎన్టీఆర్, పవన్ , మహేష్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిఆంది. తమిళంలో కూడా వరుస సినిమాలు చేసింది. చివరిగా సమంత తెలుగులో ఖుషి, తమిళంలో కాతువాక్కుల రెండు కాదల్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల తరువాత సమంత జీవితంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విడాకులు, మయోసైటిస్ వ్యాధి , తండ్రి చనిపోవడం ఇలా సమంతని అనేక సమస్యలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడిప్పుడే వాటి నుండి బయటపడుతున్న సమంత.. మా ఇంటి బంగారం అనే తెలుగు సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ద్వారా నిర్మాతగా కూడా పరిచయం కానుంది. ఈ క్రమంలోనే సమంత సినీ రంగంలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి కావడంతో తన ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలను పంచుకుంటూ కృతజ్ఞతలు తెలిపింది. జీవితంలో ఎన్నో సవాళ్లని ఎదుర్కొన్న సమంత ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.





## సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ

ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకొచ్చింది.

## టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా

హిట్లు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెలుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర  అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.

## బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ



బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు.

## మాధురిని రక్తంవచ్చేలా ముద్దుపెట్టిన హీరో

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మాధురి దీక్షిత్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో 1980-90ల్లో బాలీవుడ్‌ని ఓ ఊపు ఊపేసింది. దాదాపు 70కి పైగా చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన డ్యాన్స్‌తో పాటు న టనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అయితే 'బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్'గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ కెరీర్‌లో కూడా ఒక మరిచిపోలేని చేదు సంఘటన ఉంది. తన కెరీర్‌లో బిగినింగ్ టైంలో వినోద్ ఖన్నాతో చేసిన ఒక మూవీలో ఈ ఘటన జరిగింది. 1984లో "అబోధ్" సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది మాధురి దీక్షిత్. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే 1988లో బాలీవుడ్ సీనియర్ నటుడు వినోద్ ఖన్నా ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం దయావన్. 1987లో కమల్ హాసన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం నాయకన్ సినిమాకి ఇది రీమేక్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో మాధూరి కథానాయికగా నటించగా.. ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా వినోద్ ఖాన్నా మాధూరి పెదవులు కొరకడం అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. చిత్ర షూటింగ్‌లో భాగంగా.. ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ ఆయా హైపాట చిత్రీకరిస్తుండగా.. వినోద్ మాధురిని ముద్దు పెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీన్ కంప్లీట్ అయ్యి దర్శకుడు కట్ చెప్పిన అనంతరం కూడా వినోద్ మాధూరిని ముద్దు పెట్టుకోవడం ఆపకపోగా.. ఆమె పెదవి కొరకడంతో రక్తం కారి ఆమె ఏడ్చినట్లు నివేదికలు తెలిపాయి. దీంతో షూటింగ్ అనంతరం మాధురికి వినోద్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.